ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్
విద్యుత్ నియంత్రణ భవన్, దిన్నెదేవరపాడు రోడ్, కర్నూలు - 518 002, A.P.
ఫోన్లు: 08518 - 294823,24,25,26

## పత్రికా ప్రకటన

ఆర్థిక సంవత్సరం FY 2024-25 నుండి FY 2028-29 వరకు గల 5వ నియంత్రణ కాలానికి సంబంధించిన రాష్ట్ర విద్యుత్ ప్రణాళికకు అధికారిక ఆమోదం పొందే నిమిత్తం రాష్ట్ర సమన్వయ ఫోరం (SCF) యొక్క పదవ సమావేశం కర్నూలులోని ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC) కార్యాలయం, విద్యుత్ నియంత్రణ భవన్‌లో ఈ రోజు నిర్వహించబడింది.

గౌరవనీయమైన శ్రీ. ఠాకూర్ రామ సింగ్, ఛైర్మన్ (i/c) మరియు సాంకేతిక సభ్యులు (APERC), సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. మరియు AP ట్రాన్స్‌కో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (CMD) కూడా అయిన శ్రీ విజయానంద్ IAS గారు ఈ సమావేశాన్ని నిర్వహించారు .

స్టేట్ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీ (STU) అయిన AP ట్రాన్స్‌కో APERC లోడ్ ఫోర్‌కాస్ట్ మరియు రిసోర్స్ ప్లాన్ మార్గదర్శకాల నిబంధనల ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌ను సిద్ధం చేసి ప్రచురించడానికి బాధ్యత వహించాల్సి వుంది

APERC డిసెంబరు 2006లో విడుదల చేసిన లోడ్ ఫోర్‌కాస్ట్ , వనరుల ప్రణాళికలు మరియు విద్యుత్ సేకరణ మార్గదర్శకాల అధ్యాయం-V ప్రకారం రాష్ట్రము లో విద్యుత్ ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ మరియు సరఫరాను ప్రోత్సహించడానికి APGenco & AP డిస్కమ్‌ల సమన్వయంతో APTRANSCO రాష్ట్ర విద్యుత్ ప్రణాళికను రూపొందించాలి. ఈ ప్రణాళిక టారిఫ్ సమీక్ష కోసం పరిశీలన మరియు అన్ని వాటాదారులచే సూచన పత్రంగా ఉపయోగించబడుతుంది మరియు ఇది జాతీయ విద్యుత్ ప్రణాళిక లేదా రాష్ట్రం నుండి ఇన్‌పుట్‌లు అవసరమయ్యే ఏదైనా ఇతర ప్రణాళికను ప్లాన్ చేయడంలో CEA కి సహాయపడుతుంది.

ప్రస్తుత నిబంధనలకు అనుగుణంగా, APERC 27 జూన్ 2024న FY 2024-25 నుండి FY 2028-29 వరకు 5వ నియంత్రణ వ్యవధి కోసం లైసెన్సుదారుల లోడ్ ఫోర్‌కాస్ట్ & వనరుల ప్రణాళికలపై ఆర్డర్‌ను జారీ చేసింది.

2024 అక్టోబర్ 21న జరిగిన మునుపటి SCF సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ICE)-2024 ని రాష్ట్ర విద్యుత్ ప్రణాళికలో చేర్చాలని APERC, AP ట్రాన్స్‌కోని ఆదేశించింది. దీని ప్రకారం, AP ట్రాన్స్‌కో స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌లో అవసరమైన మార్పులను చేసింది మరియు విస్తృతమైన చర్చ మరియు ఆమోదం కోసం నేటి సమావేశంలో ఫోరమ్ ముందు ఉంచింది. ICE పాలసీ రాష్ట్రాన్ని దేశంలో పునరుత్పాదక & పంప్డ్ హైడ్రో స్టోరేజీ హబ్‌గా మారుస్తుంది. ఇదివరకే కమిషన్ ఉత్తర్వులిచ్చిన రిసోర్స్ ప్లాన్‌లో ఇప్పటికే పరిగణించిన లోడు కు అదనంగా 10800 మెగావాట్ల మేరకు లోడు పెరగగలదని AP ట్రాన్స్‌కో భావిస్తోంది. . ఫోరమ్ AP ట్రాన్స్‌కో రూపొందించిన స్టేట్ ఎలక్ట్రిసిటీ ప్లాన్‌పై ఈ సమావేశంలో తగిన సమీక్ష నిర్వహించి , దానిని ప్రచురించడానికి ఆమోదం తెలిపింది.
రాబోయే పంట కాలం రబీ సీజన్ మరియు వేసవిలో రాష్ట్రంలోని వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి విద్యుత్ పంపిణి సంస్థలలో పెండింగ్‌లో ఉన్న సబ్‌స్టేషన్ / లైన్ పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని గౌరవనీయ ఛైర్మన్ APERC నొక్కి చెప్పారు. విద్యుత్ ప్రమాదాల సంఖ్య పెరగడం పై కమిషన్ ఆందోళన వ్యక్తం చేస్తూ, సక్రమమైన విద్యుత్ పంపిణీ తో పాటు భద్రతా చర్యల ను పెంచి పంపిణీ వ్యవస్థను పునరుద్ధరించాల్సిన అవసరం వుంది అని చెప్పారు. విద్యుత్ ప్రమాద కేసులు తగ్గుముఖం పట్టేలా చూడాలని, మరణించిన వ్యక్తులందరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చూడాలని విద్యుత్ సంస్థలను ఆదేశించారు.

శ్రీ. P.V.R రెడ్డి, ఫైనాన్స్ మెంబెర్, APERC, శ్రీ రవి పట్టంశెట్టి I.A.S, CMD/APCPDCL శ్రీమతి. కీర్తి చేకూరి I.A.S JMD/Comml&HR/AP ట్రాన్స్‌కో, శ్రీ. పృద్వితేజ్ ఇమ్మడి I.A.S CMD/APEPDCL, శ్రీ. K. సంతోషరావు CMD/APSPDCL , శ్రీ A K V భాస్కర్ డైరెక్టర్ గ్రిడ్ , ట్రాన్స్కో, శ్రీ. రోహిత్ ఛబ్రా, NTPC జనరల్ మేనేజర్ మరియు శ్రీ. అశోక్ కుమార్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్/జనరేషన్ / AP జెన్‌కో ఈ సమావేశం లో పాల్గొన్నారు.

ప్రదేశం: కర్నూలు
తేదీ: 04-12-2024

కమిషన్ కార్యదర్శి **(i/c)**